www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 6, మార్చి 2025 పేజీలు: 04



# పేదలకు అండా, దండ.. మేఘన్న అభయహస్తం




- ఆయువు విడిచిన నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఆర్థిక చేయుత
- ప్రతిరోజు 10 నుంచి 15 మంది బాధితులకు సాయం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

జన జీవితంలో ప్రమాదాల బారిన పడిన వారికి అండగా ధైర్యం చెప్పేవారు.. ఓదార్చేవారు లేకపోతే ప్రమాద బాధితుడికి గుండె బరువెక్కి పోతుంది. ఆపద, ప్రమాద సమయంలో ఓ చిన్న ఓదార్పు ఇరుగుపొరుగు వారి నుంచి వస్తేనే లోలోపల తెలియని ధైర్యం కనిపిస్తుంది. అలాంటిది అనుకోకుండా, అకస్మాత్తుగా అనారోగ్యంతో ప్రమాదాల కారణంగా మృత్యువాత పడుతున్న పేదలకు ఎమ్మెల్యే మేఘన్న అభయహస్తం అండగా నిలుస్తోంది. కుటుంబాన్ని నడిపించే యజమాని అయినా కుటుంబానికి ఎదిగి వచ్చిన పిల్లలైనా వారిపైనే ఆశలు పెట్టుకున్న కుటుంబ సభ్యులు ఎవరైనా ఏ కారణం చేత తుది శ్వాస విడుస్తున్న వారికి ఓదార్పు ఇచ్చేందుకు ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే మేఘారెడ్డి బాధితులకు ఐదు నుంచి పది వేలు మిగతా 2లో..

## రెండు రోజుల్లో ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్ పూర్తయ్యే ఛాన్స్

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ


3

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 5:

నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంటలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో, సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సహాయక బృందాలు కొనసాగిస్తున్న పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర మిగతా 2లో..

## పేదలకు అండా దండ..

# మేఘన్న అభయ హస్తం

(మొదటిపేజీ తరువాయి..)

ఇచ్చే ఆర్థిక చేయూతకు పూనుకున్నారు. ఎందరో నిరుపేదలకు రెక్కాడితే డొక్కాడని వారికి మేఘన్న అభయ హస్తం చేదోడు వాదోడుగా నిలుస్తుండడంతో దుఃఖితులైన కుటుంబాల్లో చిరు దీపంలా ఎమ్మెల్యే మేఘన్న అభయ హస్తం నిలుస్తోంది. రోజుకు సగటున 10 నుంచి 15 వరకు మేఘన్న అభయ హస్తంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా బాధితులకు సాయం అందిస్తున్నారు. ఉదాహరణకు ఒక్కరోజు పదిమంది బాధితులకు సహాయం అందిస్తే 50,000 ఖర్చు అవుతోంది. ఈ లెక్కన రోజుకే 10 మంది అని కచ్చితంగా లెక్కలేసుకుంటే నెలకు 15 లక్షలు అవుతోంది. ఇదే లెక్కన ఏడాదికి ఒక కోటి 80 లక్షలు అవుతోంది. ఇలా ప్రతినిత్యం వివిధ గ్రామాల్లో తుది శ్వాస విడిచిన వారి లెక్క కడితే అభయ హస్తానికి ఎమ్మెల్యే ఏడాదికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తేటతెల్లమవుతుంది. ఇప్పటివరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాల ద్వారా ఒక్క ఏడాది కాలంలోనే సుమారు మూడు, నాలుగు కోట్ల వరకు అభయ హస్తం ద్వారా ఖర్చయినట్లు ప్రాథమిక అంచనాలు వేస్తూ ఆధారాలతో చెబుతున్నారు. ప్రతిరోజు అభయ హస్తం సాయం చూసేందుకు చిన్నదిగా అనిపించినా దాని వెనుక ఉన్న ఖర్చు కోట్లకు దాటుతున్నా ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజల ఆశలను నిలబెట్టేలా ముందుకు సాగుతూ ఉండడం గమనార్హం.

## మహిళను దూషించిన ఘటనలో

# వ్యక్తిపై కేసు నమోదు

పెద్ద వంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 5:

ఎక్కడ స్త్రీ పూజించబడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అన్న నానుడికి విరుద్ధంగా ఓ వ్యక్తి తల్లి లాంటి వదినను నానా బూతులు తిట్టి బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఆ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన కొంద సమ్మయ్యకు వారసత్వంగా సంక్రమించిన మూడెకరాల భూమి ఉంది. పంటలు సరిగా పండక పోవడంతో బతుకుతెరువు నిమిత్తం భార్యా పిల్లలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్ళాడు. సదరు భూమిని కొంత తమ్ముడు కొండ సతీష్ కు కౌలుకు ఇచ్చాడు. గత కొన్ని ఏళ్లుగా సోదరుడు కౌలు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీంతో శ్రీశైలం ఈ ఏడాది తమ్మునికి కౌలుకు భూమిని ఇవ్వబోనని, తన భూమిలోకి అడుగు పెట్టవద్దని తేల్చి చెప్పాడు. దీంతో అన్న పై కోపం పెంచుకున్న సతీష్ అదను కోసం వేచి ఉన్నాడు. ఇటీవల హైదరాబాద్ నుంచి భార్యతో కలిసి గంట్లకుంటకు వచ్చాడు. వ్యవ సాయ క్షేత్రానికి వెళ్లి చూడగా సోదరుడు సతీష్ సదరు భూమిలో వేరుశనగ, జొన్న సొప్ప వేశా డు. మేము కౌలుకు ఇవ్వమని చెప్పినా కూడా ఎందుకు మా భూమిలో జొన్న సొప్ప, వేరుశనగ వేశావని వదిన అడగగా చెప్పలేని రీతిలో బూతులు తిట్టాడు. సోదరుడు సమ్మయ్య, వదినను చంపుతానని హెచ్చరించాడు. దీంతో సోదరుడు సమ్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా సతీష్ పై కేసు నమోదు చేశారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్

# సహాయక చర్యల పురోగతిపై సమీక్ష





(మొదటిపేజీ తరువాయి..)

టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనాతో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోనీ శిథిలాలను తొలగించడం జరిగిందని, రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ శిథిలాలను తొలగిస్తూ గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని, ది వాటరింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బృందాలు సమన్వయంతో నిరంతరం శ్రమిస్తున్నాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బృందాలు తోపాటు ఢిల్లీ నుండి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో రోబోటిక్ సేవల కొరకు హైదరాబాద్‌కు చెందిన ఎన్‌వి రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాల ద్వారా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్‌లో పల ఉన్న టన్నెల్ బోరింగ్ మిషన్‌పై పేరుకుపోయిన మట్టిని తొలగించేందుకు వాటర్ జెట్‌లను ఉపయోగించుకున్నట్లు వాటి పని తీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టు పునరుద్ధరించామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్లు, రెస్క్యూ ఆపరేషన్‌లో ఎదుర్కొంటున్న ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదుపాయాలను ముందుకు పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్నో డైరెక్టర్ అయోధ్య ప్రసాద్ తప్లి యాల్, హైదరాబాదు డైరెక్టర్ శైలేంద్ర కుమార్, ఇంజనీర్ మురళీ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చ్ 5:

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వెలికట్టలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దీకొండ ఉప్పలయ్య, దీకొండ రమేష్ తల్లి దీకొండ సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. అనపురం మొగిలి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసుకోవడంతో వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మండలంలోని బాధిత కాంగ్రెస్ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జి జలకం శ్రీనివాస్,కాంగ్రెస్ మహిళా మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, వడ్లకొండ కుమార్, భోగ కమలాకర్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము యాకయ్య, దీకొండ సుధాకర్, దీకొండ సుధాకర్, మాలోత్ యాకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ మూర్తి-స్త్రీ శక్తి

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 5:

ఆది పరాశక్తి, ఆదిలక్ష్మి,
ఆనంద భారతి స్త్రీ మూర్తి
ఆకాశంలో సగం, అవనిలో సగం
అన్నింటా సగం స్త్రీ మూర్తి
ఆది, అంతం, అనంత రూపం
అమృతమూర్తి స్త్రీమూర్తి
ఆత్మీయత, అమ్మ లాలన,
తన్మయత్వం, తల్లిపాలన స్త్రీ మూర్తి
ఆదర్శమూర్తి, అద్భుత శక్తి
అఖండ కీర్తి స్త్రీమూర్తి
ఆధ్యాత్మిక శక్తి స్వరూపిణి,
ధైర్య సాహస మూర్తి స్త్రీ మూర్తి
ఆదరణలో శక్తినిచ్చి అక్కునచేర్చే
శక్తి స్వరూపిణి స్త్రీ మూర్తి
ఆశ, ఆనందం, ఆదరణ, ఆత్మశక్తి,
అభిలాష, ఆత్మీయత కలిస్తే స్త్రీమూర్తి
ఆత్మ విశ్వాసంతో శక్తి సామర్థ్యాలకు
పదునుపెట్టేది స్త్రీ మూర్తి
ఆత్మగౌరవంతో పుట్టినిల్లు,
మెట్టినిల్లును కాపాడే దేవతా స్త్రీ మూర్తి
ఆత్మాభిమానంతో ఆబాలగోపాలాన్ని
మెప్పించి ఒప్పించే స్త్రీ మూర్తి
ఆస్తి పాస్తుల కోసం ఆశించకుండా,
అందరినీ ఆదరించే మాతృమూర్తి స్త్రీమూర్తి
ఆశయ సాధన కోసం
అహర్నిశలు శ్రమించే
శ్రామిక శక్తి స్త్రీ మూర్తి
ఆకాంక్షతో తన పిల్లల
భవిష్యత్తును తీర్చిదిద్దే
పవిత్రమూర్తి స్త్రీ మూర్తి
ఆశ్చర్యంతో అందనంత ఎత్తుకు ఎదిగిన
అంతరిక్ష వ్యోమగామి స్త్రీ మూర్తి
ఆద్యంతం తన జీవితాన్ని ఇతరులకు
ధారపోసిన పుణ్యస్త్రీ స్త్రీ మూర్తి
ఆట పాటలతో ఆరితేరి
అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన
క్రీడామూర్తి స్త్రీ మూర్తి
ఆమె అబలకాదు సబల
అని నిరూపించి పాలించిన
వీరనారి రుద్రమదేవి స్త్రీ మూర్తి
ఆనంద హృదయి, అనురాగమయి,
అపరంజి బొమ్మ స్త్రీమూర్తి
ఆదర్శ రాణిగా అద్భుతాలు సృష్టించిన
చైతన్యమూర్తి స్త్రీ మూర్తి
శౌర్య, ధైర్య, సాహస పరాక్రమాలకు
ప్రసిద్ధిగాంచిన వ్యక్తి స్త్రీ మూర్తి
హామీ పత్రం

– తోమాల సువర్ణ
(తెలుగు ఉపాధ్యాయురాలు)

# మానవ హక్కులకు భంగం కలిగించకుండా చూడడమే సంస్థ లక్ష్యం

### నేషనల్ హ్యూమన్ జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాస్ రావు




**హనుమకొండ నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 5**

మానవ హక్కులకు భంగం కలిగించకుండా చూడడమే సంస్థ లక్ష్యం అని రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమావేశం లో నేషనల్ ఉమెన్స్ జాతీయ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు.బుధవారం హనుమకొండ కేంద్రంలోని నయీమ్ నగర్ లోని మోషన్ జూనియర్ కళాశాల వేదికగాలో నిర్వహించిన సమావేశానికి జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం ,వివిధ జిల్లాల అధ్యక్షులు సభ్యులు పాల్గొనడం జరిగింది.చైర్మన్ మాట్లాడుతూ మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగినా అప్పుడే పుట్టిన శిశువు నుండి పండు ముసలి వారితో పాటు సమాజానికి పర్యావరణానికి, మానవహక్కులకు కూడా ఎలాంటి నష్టం జరిగిన మా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) సంస్థ సభ్యులు నిస్వార్థంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా అండగా నిలిచి ఎక్కడ అన్యాయం జరిగినా మా సంస్థ సభ్యులందరూ వెళ్లి అవసరం ఉన్న చోట ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా కూడా సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. మనం మంచి పని చేస్తే మంచి చేసే వ్యక్తులను, సంస్థలను కొంత మంది బురద చల్లే ప్రయత్నం చేస్తారని అలాంటి సంస్థలను వ్యక్తులను పట్టించుకోకుండా మన పని విధానాన్ని మనం చేసుకుంటూ ముందుకు వెళితే సమాజంలో మనకు గుర్తింపు ఉంటుందని అప్పుడే సమాజంలో సంస్థకు, వ్యక్తులకు గౌరవం దక్కుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం వెంటనే మానవహక్కుల కమిషన్ చైర్మన్లను లోకాయుక్త చైర్మన్లను నియమించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మల్లేష్,ఉపాధ్యక్షుడు మెరుగు సందీప్,కార్యదర్శి తాండాల రాజు,సభ్యులందరికీ నియామక పత్రాలు ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది.




## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

**ఎర్రుపాలెం, నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 5**




ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా జరిగినది ఈ ధర్నాలో రైతులకు పంట నీరు అందించాలని గిట్టుబాటు ధర కల్పించాలని రైతు రుణమాఫీ చేయాలని రైతు భరోసా పూర్తిగా ఇవ్వాలని పంటలన్నింటికీ మద్దతు ధర ప్రకటించాలని కట్టలేరు ప్రాజెక్టు ద్వారా ఎర్రుపాలెం మండలంలోని అనేక ఎకరాల భూములకు నీరు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి వీరయ్య గారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు గారు గౌర్రాజు రాములు గారు దూదిగం బసవయ్య కోటి సుబ్బారెడ్డి తదితర సిపిఎం నాయకులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

### – డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థ సైదులు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 5**



నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థ%శీ% సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు పట్టణంలో డివైఎఫ్ఐ సభ్యత్వ క్యాంపియన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు యువతి యువకులకు అందిస్తూ ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటిస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అందిస్తామని చెప్పిన పాలకులు నాటి మాటలు నేటి మూటలుగా మాత్రమే మిగులాయని వారు విమర్శించారు నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఉపాధి అవకాశాల కోసం ఉద్యోగ అవకాశాల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ప్రిపేర్ అవుతున్నారు వారిని దృష్టిలో పెట్టుకొని ఉచిత కోచింగ్ సెంటర్ లని ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కురుమూర్తి సాయి రంజిత్ అరవింద్ చందులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా



### –వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శ డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యపై కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీ ప్రజలు మంచినీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వేసవికాలం రావడంతో కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బోర్లు వేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు, బోర్ల ద్వారా వాడుకుంటున్న నీళ్ల గురించి కాలనీకి వెళ్లి విచారణ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో మంచినీటి సమస్య రాకుండా చూస్తానని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు ఫోన్లో సంప్రదించగా గురువారం కాలనీకి వచ్చి మంచినీటి సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, తిరుపతి, జమ్మూ, సాయిలీల, బలరాం వెంకటేష్, విష్ణు సాగర్, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు రోజుల్లో ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అయ్యే అవకాశం

### : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 05**



ఎస్ఎల్బీసీ సంఘటన పై రెస్క్యూ ఆపరేషన్లు మరింత వేగంగా పని చేస్తూ ముందుకు వెళుతున్నాయని 12వ రోజు నాటికి సొరంగంలో లోకల్ ట్రైన్ 13.5 కిలోమీటర్లకు వెళ్లి అక్కడ పేరుకుపోయిన మట్టి ఇతర వ్యర్థాలను బయటికి తీసుకొస్తుందని, రెస్క్యూ ఆపరేషన్ మరో 48 గంటల్లో పూర్తయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఎస్ఎల్బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రెస్క్యూ ఆపరేషన్ ఎంత వేగంగా పూర్తి చేయటానికి ఎన్ని రకాల ప్రయత్నాలు ఉంటే వాటన్నిటిని కూడా అమలు చేసి సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారని, అదే క్రమంలో ఆ రెస్క్యూ ఆపరేషన్ వేగంగా కొనసాగుతుందన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ , సింగరేణి, ర్యాక్ హెూల్ మైనర్స్ ఇతర అన్ని రకాల రెస్క్యూ సంస్థలు చేపడుతున్న కృషి అమోహమన్నారు. కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 8 వేల టన్నుల మట్టిని లోకల్ ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నారన్నారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా పూర్తిగా అండగా ఉంటామని, వారికి కావాల్సిన సహాయ సహకారాలు అన్ని అందజేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు.

# పసి బాలుడి వేదనకు స్పందించిన పోలీసు హృదయం

## -సవతి తల్లి వేధింపులతో పోలీసులను ఆశ్రయించిన బాలుడు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఓ పసి బాలుడి వేదనను పోలీసు హృదయం ప్రేమతో ఆదరించి అక్కున చేర్చుకున్న ఘటన వనపర్తి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. సవతి తల్లి పెట్టే బాధలను మనసు నుండి బయటికి రానీయకుండా భరిస్తున్న ఒక బాలుడిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అతని భద్రతకు భరోసా కల్పించారు. వివరాలలోకి వెళితే.... పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ వనితలకు 9 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. బాలుడి తల్లి వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవంతంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేశారు. పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలుడిని బాగానే చూసుకునేది. కాలం గడిచేకొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించి చీటికి మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్ర హింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలకు తొడలకు పెట్టింది. ఆ విషయం ఆ బాలుడు



తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు. మంగళవారం బాలుడిని అకారణంగా ఆమె చితకబాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుడిని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నాడు.ఆ అబ్బాయికి సంబంధించిన వృత్తాంతమంతా రామచంద్రయ్య ఎస్పీ రావుల గిరిధర్ కు వివరించాడు. దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊరడించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాసగృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైనా తర్వాత అతని ద్వారా జరిగిన సమాచారమంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను ,ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఆయన చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధికారి, బాలల పరిరక్షణ అధికారి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను, చిత్రహింసల వివరాలను సేకరించాలని వారికి సూచించారు. వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలుడు భయం వీడేందుకు చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ





అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 05

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని వనిత జ్యోతి మహిళా సంఘం, ( స్వచ్ఛంద సంస్థ) రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఏకే కమర్ రెహమాన్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో బుధవారం రోజున పనిత జ్యోతి మహిళా సంఘం, ఆఫీస్ సాయినగర్ కాలనీలోగల బ్రాంచ్ ఆఫీస్ విజిట్ చేసి, స్థానిక ప్రజల కోరిక మేరకు ఉచిత కంప్యూటర్ శిక్షణ సిఐఆర్సి (కమ్యూనిటీ ఇన్ఫర్మేషన్ రీసెర్చ్) ప్రాజెక్ట్ ఆధ్వరంలో సెంటర్ కింద టెనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వబడును. ఇలాంటి ఎన్నో చేతివృత్తులు కార్యక్రమాలు చేయాలని ఈ అచ్చంపేట డివిజన్ వెనుకబడిన ప్రాంతానికి తన వంతు కృషి చేయాలని తపనతో ముందుకు రావడం జరిగింది భవిష్యత్తులో ఇక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తున్నారు.వనిత జ్యోతి మహిళా సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేట ప్రజలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం 01, ఏప్రిల్, 2025. ఈలోగా ఉచిత శిక్షణ పొందలనుకున్న అభ్యర్థులు, నేటి నుండి (06.03.2025) నుంచి 12.03.2025 లోగ పేరు నమోదు చేసుకోగలరు. కేవలం 60 మందికి మాత్రమే కలవు. కావున ఈ నెంబర్లకు 9553138413, 7799488725, 9392161919 సంప్రదించి పేరు నమోదు చేసుకోగలరు.ఇట్టి కార్యక్రమాన్ని అచ్చంపేట వరకు తీసుకో రావడానికి సాహితి కళాశాల ప్రిన్సిపాల్ రవి చొరవతో కొరిక మేరకు వచ్చి, స్థానిక వారి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము తర్వాత సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ జాకీర్ పాషా, సంస్థ వైస్ ప్రెసిడెంట్ గంధం చిట్టెమ్మ , శ్రీ గోవిందు రవి కళాశాల ప్రిన్సిపాల్ ,శ్రీకాంత్, జెప్రాల్, కవిత నరేష్ గారు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ డిపాజిట్లపై అవగాహన కల్పించిన మేనేజర్ రమేష్ యాదవ్

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మర్చి 05



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అచ్చంపేట క్లబ్ లోని బ్రాంచెస్ అందరూ కలిసి బుధవారం రోజున పట్టణంలోని ఎన్టీఆర్ మినిస్ట్రీడియం యందు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ యొక్క డిపాజిట్లు మరియు లోన్ మారథాన్ ఇతర ప్రొడక్షన్స్ గురించి స్టేడియం యందు వాకింగ్ వచ్చిన ఖాతాదారులకు ఉదయము ఆరు గంటల నుండి 8 గంటల వరకు వివరించడం జరిగినది ఇందులో భాగంగా అచ్చంపేట మెయిన్ బ్రాంచ్ క్లబ్ మేనేజర్ జి రమేష్ యాదవ్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క ఖాతాదారులకు ఉద్దేశించి డిపాజిట్ మరియు లోన్ మారథాన్ ఇతర ప్రొడక్షన్లపై అవగాహన కల్పించడం జరిగినది ఇందులో భాగంగా డిపాజిట్ ల ద్వారా ఖాతాదారులకు కలిగే ప్రయోజనాల గురించి మరియు వచ్చే ఇంట్రెస్ట్ ల గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట చుట్టుప్రక్కల ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్స్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## పురుగుల మందు విక్రయదారులపై కేసు నమోదు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 5



ఎలాంటి అనుమతి లేకుండా తెగుళ్ళ పురుగుల మందులు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల వ్యవసాయాధికారి గుగులోత్ స్వామి నాయక్ విధుల్లో భాగంగా చిట్యాల వైపు వెళ్తుండగా, గ్రామ శివారులో ఓ వ్యక్తి ప్రభుత్వ అనుమతి లేకుండా రైతులకు తెగుళ్ళు, పురుగుల మందులు అమ్ముతున్నాడని సమాచారం వచ్చింది. అక్కడికి వెళ్లి చూసేసరికి దంతాలపల్లి మండలం, రేపోని గ్రామానికి చెందిన చెంచెలి శ్రీను అనుమతి లేని తెగుళ్ళ, పురుగుల మందులు విక్రయిస్తున్నారు. ఈ ఘటనలో ఏవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెంచెలి శ్రీను తో పాటుగా అతని సహకరిస్తున్న రేపోని గ్రామానికే చెందిన పొన్నాల శ్యాంసుందర్ రెడ్డి, తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన గుంజ సైదులు అనే ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి రూ. 33 వేల విలువచేసే అనుమతి లేని తెగుళ్ళు, పురుగుల మందులతో పాటు, ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.